కళ్యాణకట్ట, లడ్డూ కౌంటర్ వద్ద హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు

<ins>భక్తుల అభిప్రాయ సేకరణపై అదనపు ఈవో సమీక్ష</ins>

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలోని కళ్యాణకట్ట, లడ్డూ కౌంటర్ వద్ద హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తులకు ఎప్పటికప్పుడు మరింత మెరుగైన సకర్యాలు కల్పించేందుకు టీటీడీ అభిప్రాయ సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఐవీఆర్ఎస్, వాట్సాప్, శ్రీవారి సేవకుల ద్వారా భక్తుల నుండి క్రమంగా అభిప్రాయాలను సేకరించడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఉదయం భక్తుల నుండి అక్టోబర్ నెలలో

2 లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 09 నవంబరు 2025 8 పేజీలు

చిత్తూరు కలెక్టర్ గారూ..

ఇదేం తీరూ..

చిత్తూరు కలెక్టర్ వ్యవహారశైలిపై జిల్లాలోని జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకరులపై దురుసుగా మాట్లాడటం, బెదిరింపులకు పాల్పడటంపై నిరసన వ్యక్తం చేస్తూ శనివారం తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తిరుపతిలోని గాంధీ విగ్రహం ఎదుట జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నేతలు, సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కలెక్టర్ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వార్త మెయిన్ పేజీలో

- స్వేచ్ఛను హరించే హక్కు మీకెక్కడిది?
- కలం కార్మికులపై ప్రతాపమేలా?
- ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.ప్రసాద్

- స్మగ్లర్లకు కొమ్ముకాస్తూ.. ప్రశ్నించే వారిపై దౌర్జన్యమా
- మెజిస్ట్రేట్ స్థాయిలో ఏంటీ ప్రవర్తన
- వార్తలు రాస్తే లేపేస్తారా..
- వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టి.జనార్ధన్

- రాజ్యాంగపు హక్కులను కాలరాస్తారా?
- బెదిరింపు ధోరణి సరైందేనా?
- తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి

- పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న చిత్తూరు కలెక్టర్‌కి వ్యతిరేకంగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా

దేశంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా కుప్పంను అభివృద్ధి చేస్తా

- సీఎం చంద్రబాబు నాయుడు
- వర్చువల్ గా కుప్పంలో పరిశ్రమలకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- రూ. 2,203 కోట్ల పెట్టుబడితో 7 సంస్థలు ఏర్పాటు
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర – కుప్పం: కుప్పంలో పలు ప్రాజెక్టులకు, నూతన కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన వర్చువల్ గా చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నాం అన్నారు. ఎస్ఐబీపీల ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం తెలుపుతున్నాం. రాష్ట్రం లో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నాం. డ్వాక్రా వ్యవస్థను ప్రారంభించాం. ఇప్పుడు ఆ వ్యవస్థ పెద్ద ఎత్తున ఆర్థిక కార్యాకలాపాలను నిర్వహించగలుగుతోంది. మెరుగైన జీవన ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలి అని ప్రజలకు తెలిపారు. ఒకప్పుడు కుప్పం అత్యంత వెనుకబడిన ప్రాంతం. ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇప్పుడు హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్.వి.ఎఫ్, సోయా, మదర్ డైరీ, ఈ రాయ్స్ ఇ.వి , అలీఫ్ మహిళా పార్క్ వచ్చాయి. ఒకే రోజు ఏడు సంస్థలకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. కుప్పంలోని వివిధ ప్రాంతాల్లో ఈ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాం. హిందాల్కో సంస్థ మొబైల్,

2 లో

స్మగ్లర్లపై ఉక్కుపాదం

ఎర్రచందనం స్మగ్లింగ్‌లో నలుగురు కింగ్‌పిన్స్

స్మగ్లర్ల ఆస్తులను స్వాధీనం చేసుకుంటాం

వైసీపీ హయాంలో వేల కోట్ల సంపద తరలిపోయింది

- ప్రజా సంక్షేమం - ప్రకృతి రక్షణ కూటమి ప్రభుత్వ ద్వంద్వ ధ్యేయం

- వార్త మెయిన్ పేజీలో

హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి) సేకరించిన అభిప్రాయాలపై విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అభిప్రాయాలపై అధికారులతో చర్చిస్తూ పలు ఆదేశాలు జారీ చేశారు. కాలిబాట మార్గాల్లో పంచాయతీ, ఆరోగ్య విభాగాలు కలిసి తరచూ తనిఖీలు నిర్వహించి ఆ మార్గాల్లోని దుకాణాల్లో వస్తువుల ధరలను పర్యవేక్షించాలన్నారు.మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించేటప్పుడు అన్న ప్రసాదం సిబ్బంది చేతులకు తొడుగులు ధరించి ప్రసాదాలు వడ్డించాలని సూచించారు. భక్తులు చేతులు కడుగు ప్రదేశం, హాళ్లలో తడి లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. లగేజీ కౌంటర్ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు సకాలంలో లగేజీ అందేలా సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని చెప్పారు. భక్తులు గదుల కాషన్ డిపాజిట్ తిరిగిపొందడంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రిసెప్షన్ విభాగం చర్యలు తీసుకోవాలన్నారు. ఏటీసీ నుండి ఆక్టోపస్ సర్కిల్ వరకు ఉండే క్యూలైన్లలో భక్తులకు అన్న ప్రసాదం, తాగునీరు అందేలా అధికారులు నిత్యం క్యూలైన్లను పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా క్యూలైన్లు, కంపార్ట్ మెంట్లలో పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని ఆదేశించారు. అన్న ప్రసాదం, ఆరోగ్య, విజిలెన్స్, క్యూలైన్ల నిర్వహణ, లడ్డూ కౌంటర్ విభాగాలపై వచ్చిన భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. తదుపరి సమావేశంలో వాటి పురోగతిపై రిపోర్టు సమర్పించాలని చెప్పారు.అనంతరం గోపార్క్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి తిరుమలలోని పార్కింగ్ సమస్య పరిష్కారాలకు పార్కింగ్ యాప్ అభివృద్ధి, స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్రణాళిక, పార్కింగ్ ప్రీ బుకింగ్, నిర్దేశిత పార్కింగ్ జోన్లు గుర్తింపు, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేశారు.ఈ సమావేశంలో టీటీడీలోని వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం, రెండవ శనివారం, వరుస సెలవులు కారణంగా భక్తులు పోటెత్తారు. దీంతో భక్తులు ఇబ్బంది పడకుండా ఈవో బాపిరెడ్డి స్వయంగా క్యూలైన్లను పర్యవేక్షించారు. భక్తులకు అందుతున్న తాగునీటి వసతిని పరిశీలించారు. భక్తులు క్యూలైన్లో ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రతి భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-రేణిగుంట/శ్రీకాళహస్తి : ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం శనివారం ఉదయం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం రోడ్డు మార్గాన మామండూరుకు బయలుదేరి వెళ్లారు. స్వాగతం పలి కిన వారిలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్,పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళ హస్తీశ్వర గుడి చైర్మన్ కొట్టెసాయి, అధికారులు పాల్గొన్నారు.

దేశంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా కుప్పంను అభివృద్ధి చేస్తా

(మొదటి పేజీ తరువాయి) ల్యాప్‌టాప్, టెక్ పరికరాల భాగాల తయారీలో ప్రసిద్ధి చెందింది. ఇప్పుడు కుప్పంలో రూ.586 కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఆదిత్య బిర్లా సంస్థ స్కిల్ డెవలప్మెంట్లో శిక్షణ ఇస్తుంది... దీని వల్ల స్థానిక యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయి. శ్రీజా డైరీ సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును. రూ.290 కోట్లతో ప్రాజెక్టు చేపడుతోంది. మహిళలకు ఉపాధి, పాడి రైతులకు ప్రయోజనం కలిగిస్తుంది. నాలుగు లక్షల లీటర్లను శ్రీజా డెయిరీ కొనుగోలు చేస్తుంది. అలాగే స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది. ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ డెయిరీ ప్రోటీన్ తయారీలో ప్రపంచ ప్రమాణాలను పాటించే సంస్థ. ఎగుమతుల హబ్‌గా కుప్పాన్ని తీర్చిదిద్దే స్థామర్థ్యం ఈ సంస్థకు ఉంది. గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్సను రూ.525 కోట్లు పెట్టుబడితో స్థాపించేందుకు కుప్పానికి వచ్చింది. ఎస్.వి.ఎఫ్ సోయా సంస్థ వంట నూనెల తయారీ, సోయా ప్రోటీన్ యూనిట్ ఏర్పాటు చేస్తోంది. 2 లక్షల మంది రైతులకు లాభం చేకూరుతుంది... దీని కోసం మొత్తం రూ.373 కోట్లు వ్యయం చేయనుంది. మదర్ డైరీ సంస్థ జ్యూస్, జాం, పల్ప్ యూనిట్‌తో పండ్ల రైతులకు ప్రపంచ మార్కెట్ పరిచయం చేస్తుంది... రూ.260 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ రాయ్స్ ఇ.వి సంస్థ ఎలక్ట్రిక్ ఆటోలు, బైకులు తయారు చేసే ఈ సంస్థ... అడ్వాన్స్ ఎలక్ట్రిక్ వెహికల్స్ కేంద్రాన్ని రూ.200 కోట్లతో కుప్పంలో ఏర్పాటు చేస్తోంది. అలీఫ్ మహిళా పార్క్ ద్వారా స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడేలా రూ.27 కోట్లతో 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పార్క్ అభివృద్ధి చేస్తోంది. అలీప్ నిర్మించే మహిళా శక్తి భవన్‌తో 4,000 మహిళలకు ఉపాధి, శిక్షణ లభిస్తుంది. ఈ కంపెనీల రాకతో ఈ ప్రాంతం ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పబ్లిక్ పాలసీలతో చరిత్రను తిరగరాయవచ్చు... వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలు చరిత్రను తిరగరాస్తాయి. స్థానిక ఉత్పత్తులను.. స్థానికంగా ఉన్న వనరులను వినియోగించుకునే అవకాశాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. కుప్పం నియోజకవర్గాన్ని 100 శాతం సోలార్ పవర్ వినియోగించుకునే నియోజకవర్గంగా చేయాలనుకుంటున్నాం. తమిళనాడు, కర్ణాటకలకు అనుసంధానంగా కుప్పం ఉంది... ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. కుప్పం నుంచి వివిధ ప్రాంతాలను అనుసంధానం చేసేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. కుప్పానికి జాతీయ రహదారులు, రైల్వే అనుసంధానం ఉంది... ఎయిర్ కనెక్టివిటీ పెంచేలా చూస్తున్నాం. మరో 8 పరిశ్రమలు త్వరలో కుప్పానికి రాబోతున్నాయి. త్వరలో రూ.6,339 కోట్ల పెట్టుబడితో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయి... దీంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 43 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్, ఫుట్ వేర్, ఇన్నోవేషన్ హబ్ గా కుప్పం రూపుదిద్దుకోనుంది. సంక్షేమం అమలు చేస్తున్నాం.. వంద శాతం దీపం కనెక్షన్లు ఇచ్చాం... 1,291 కుటుంబాలకు ఎల్.పి.జి కనెక్షన్లు ఇచ్చాం అని అన్నారు. 37,324 మందికి పెన్షన్లు ఇస్తున్నాం. 42,232 మంది విద్యార్థుల తల్లులకు తల్లికి వందనం అందించాం. పీ4 కింద 7,401 బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చేశాం. 7,489 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ఈ నెలాఖరుకు పూర్తవుతుంది. 5 లక్షల లీటర్ల పాలు కుప్పంలో ప్రస్తుతం ఉత్పత్తి అవుతోంది... ఇది 10 లక్షలకు చేరాలి. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, కార్మికులు... ఇలా అందరి నమ్మకాలను నిజం చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును తొలిసారి కుప్పంలోనే అమలు చేశాం. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి. కుప్పానికి కరవును దూరం చేసేలా 700 కిలోమీటర్లకు పైగా దూరం నుంచి హంద్రీ-నీవా ద్వారా నీళ్లు తెచ్చాం. కుప్పంలో తాగు, సాగు నీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు పుష్కలంగా లభించనుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కుప్పం కడ పి.డి వికాస్ మర్మత్, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఎ పి ఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబెర్ శాంతరామ్, పి కె ఎం ఉడా చైర్మన్ డా. సురేష్ బాబు పాల్గొన్నారు.

స్మగ్లింగ్ అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యం

ఎర్రచందనం కేవలం చెట్టు కాదు, శ్రీవారి ఆధ్యాత్మిక చిహ్నం

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను పూర్తిగా అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై ఉక్కుపాదం మోపుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, అటవీ, పర్యావరణ, ఆర్డబ్ల్యుఎస్ శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎర్రచందనం కేవలం చెట్టు కాదు, ఇది శ్రీ వేంకటేశ్వర స్వామి ఆధ్యాత్మిక చిహ్నమని ఆయన పేర్కొన్నారు. శనివారం తిరుపతి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఎర్రచందనం సంరక్షణ, అక్రమ రవాణా నియంత్రణపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డా. పి.వి. చలపతి రావు, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, వివిధ జిల్లాల అటవీ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో 17,053 చ.కి.మీ. అటవీప్రాంతంలో 5,300 చ.కి.మీ. లో ఎర్రచందనం విస్తరించి ఉందని తిరుపతి, గుంటూరు, ఆత్మకూరు కేంద్రాలుగా 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 80 బేస్ క్యాంపులు, 41 స్ట్రైక్ ఫోర్సులు, 50 చెక్‌పోస్టులు, 692 మంది సిబ్బంది ఏర్పాటయ్యాయని తెలిపారు. 2004 నుంచి 2025 వరకు మొత్తం 16,985 ఎర్రచందనం కేసులు, 14,204 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం, 10,450 వాహనాలు, 32,345 మంది అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణతో పాటు పిడి. యాక్ట్ అమలు చేయాలని నిర్ణయించారు.ఈ సమీక్ష అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా ఎర్రచందనం చెట్ల నరికివేత తీవ్రంగా పెరిగిందని దాదాపు 1.30 లక్షల చెట్లు నరికివేయబడ్డాయని, ప్రస్తుతం 2.60 లక్షల దుంగలు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయని, వీటి విలువ రూ.2,000 నుండి రూ.5,000 కోట్ల వరకు ఉంటుందని, పట్టుకోని ఎర్రచందనం విలువ కలిపి మొత్తం స్మగ్లింగ్ రూ.10,000 కోట్ల వరకు ఉంటుందనే అంచనా ఉందని తెలిపారు.కర్ణాటక అటవీ శాఖ రూ.140 కోట్ల విలువైన ఎర్రచందనం స్వాధీనం చేసుకుందని, అది ఆంధ్రప్రదేశ్ నుంచే స్మగ్లింగ్ అయిందని వెల్లడించారు. భవిష్యత్తులో డ్రోన్లు, జీపీఎస్ ట్రాకింగ్, టెక్నాలజీ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తామని, శేషాచలం అడవులు మన ఆధ్యాత్మిక వారసత్వమని, ఒక్క చెట్టును కూడా నరికివేయకుండా కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని ఆయన పిలుపునిచ్చారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌లో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షిస్తామని, కానీ ఉపాధి లేమితో ఇలాంటి పనుల్లోకి వెళ్లే వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని స్మగ్లింగ్ అరికట్టేందుకు ప్రత్యేక ఒప్పందాలు కుదుర్చుకున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. శేషాచలం అడవులు మన గౌరవం, మన సంస్కృతి ప్రతీక. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటం మన అందరి బాధ్యతని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డా. పి.వి. చలపతి రావు, తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, చిత్తూరు, అన్నమయ్య, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అటవీ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌టియు మండల అధ్యక్షుడిగా శివశంకర్

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటి నగరం ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా సురేష్, ఆర్థిక కార్యదర్శిగా కార్తికేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హేమచంద్ర రెడ్డి , జిల్లా ఆర్థిక కార్యదర్శి యువరాజు తెలిపారు , శనివారం స్థానిక ఆదర్శప్రాథమిక పాఠశాలలో ఎస్ టి యు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలకు డంకా హమీద్ భాషా ఎన్నికల అధికారిగా వ్యవహరించడం జరిగింది. ఎస్ టి యు మండల గౌరవ అధ్యక్షులు గా. శివాజి, మురుగేశ అసోసియేట్ అధ్యక్షులు : నరేష్, వేణుగోపాల్, అమర్నాథ్,రంజిత్, గురవయ్య అదనపు ప్రధాన కార్యదర్శులు :బాబు, ఈశ్వరయ్య ఉపాధ్యక్షులు: యుగంధర్, వాసుదేవ్, మనోజ్, రఘురామకృష్ణరాజు,జగదీషన్, అన్నూరు చంద్రశేఖర్ కార్యదర్శులు: పురుషోత్తం, సుధాకర్, నరసింహులు, ఉమాపతి ,మహేష్, సెల్వి శ్రీదేవి,ఫామిదాబీ, జయలక్ష్మి మహిళా కన్వీనర్లు: శాంతి, సునీత, నాగజ్యోతి, యశోద, రేఖ, మమత కన్వీనర్లు : దాము, లక్ష్మీ ప్రసాద్, ఫరూక్ తుల్లా,సుజిత,హిమబిందు. ఉన్నత పాఠశాల కన్వీనర్లు: మర్రి శేఖర్, ముని రాజ, పురుషోత్తం, పరంధామ, అక్కారి బాబు, మోహన్ మురళి, గుర్రప్ప, లలిత,మోహన్ యాదవ్ ఎంపికైనట్టు ప్రకటించారు.

కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర- చౌడేపల్లి : మండలంలోనివెంగళపల్లి గ్రామస్తులు శనివారం గ్రామ సమీపంలోని మణుకురు గుట్ట మామిడి వనములో వనభోజన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వెంగళపల్లి విద్యార్థులు, యువకులు ఆటల పాటలతో ఉత్సాహంగా సహపంతి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్, రామచంద్ర మిషన్ ట్రైనర్స్ చిలకపాటి శివశంకర్, మురళీధర్ రెడ్డి, డాక్టర్ మానస, గ్రామస్తులకు ధ్యానం, రిలాక్సేషన్ నేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ మార్గం ఏదైనా గమ్యం ఒకటేనని, ధ్యానం చేయడంవల్ల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. వెంగళపల్లి గ్రామస్తులు వనభోజనం చేయడం చాలా ఆనందకరమన్నారు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాసులు, పి.చంద్రశేఖర్, రామకృష్ణ, యశోద, ఊటూరు చెంగల్రాయప్ప, వెంకటేష్ వాలంటీర్స్ శ్రీరాములు, నారాయణ రెడ్డి, వెంగళపల్లి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు పలమనేరులో పర్యటించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ఆదివారం పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి తన పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయం నుండి బయల్దేరి ఉ. 10.35 గం.లకు పలమనేరు మండలం పెంగరగుంటకు చేరుకుంటారని, అనంతరం రోడ్డు మార్గాన బయల్దేరి ఉ.10.50 గం.లకు పలమనేరు సమీపంలోని ముసలిమడుగు ఏనుగు శిక్షణ శిబిరాన్ని సందర్శించి మొక్కలు నాటతారన్నారు. కార్యక్రమం అనంతరం కుంకీ ఏను గుల శిబిరం, గజారామము నగర వనాన్ని ఉపముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. తదుపరి రైతులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం పూర్తి చేసుకుని మ.12.45 గం.లకు ముసలిమడుగు నుండి పెంగరగుంట హెలిప్యాడ్ చేరుకుని తిరుపతి విమానాశ్రయం బయల్దేరి వెళతారన్నారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలి

బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ - చిత్తూరులోని శీతమ్స్ కాలేజీ సందర్శన

విశాలాంధ్ర –చిత్తూరు: విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందని బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ తెలిపారు. శనివారం చిత్తూరులోని శీతాన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలపై స్పందించిన ఆయన స్వయంగా కాలేజీని సందర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. ఇటీవల విద్యార్థి కాలేజీ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడడం. మరో విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘ టనపై ఆయన ఆరాదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలేజీలో చోటు చేసుకున్న ఈ విషాద ఘటనలో తనను కలిచి వేశాయని అందుకే వాస్తవాలను తెలుసుకునేందుకు రావడం జరిగిందన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే బీసీవై పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. రాష్ట్రంలో విద్యా విధానంలో మార్పు రావాలని ర్యాంకులు మార్కులు ,కాకుండా సమాజ పరిస్థితుల పట్ల అవగాహన కల్పించేలా భవిష్యత్తుకు ఉపయోగపడేలా విద్యా విధానం ఉండాలన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తాము ఎప్పుడు ముందుంటామన్నారు. విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు బీసీవై పార్టీ స్టూడెంట్ లైఫ్ లైన్ అనే ఒక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు వివ రిం చారు. ఇది విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు ఒక బలమైన వేదికని ఆయన తెలిపారు. విద్యార్థులపై ఒత్తిడి పెంచే విద్యాసంస్థల యాజమాన్యాలు తమ పద్ధతిని మార్చుకోవాలని చెప్పారు విద్యా ర్థులు క్షనికావేశంలోఆత్మహత్యయత్నానికిపాల్పడడంమంచిది కాదని తెలిపారు.

తిరుచానూరు జెడ్పీ హైస్కూల్‌కు ఎడిపై, ప్రణీత్ ఫౌండేషన్

రూ.2 లక్షల విలువ చేసే ల్యాబ్, లైబ్రరీ సదుపాయాల విరాళం

విశాలాంధ్ర –తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2 లక్షల విలువ చేసే బయాలజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్ ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, లైబ్రరీ ఫర్నిచర్ కమ్యూనిటీ సర్వీస్ క్లబ్, ప్రణీత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎడిపై పాఠశాల అధినేత పెనుమాదు ప్రణీత్, ఏడిపై డీన్ జాహ్నవి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులచే ఏర్పాటుచేసిన కమ్యూనిటీ సర్వీస్ క్లబ్ సగభాగం ప్రణీత్ పౌండేషన్ సగభాగం ఆర్థిక సహాయంతో పాఠశాలలోని విద్యార్థులుకు ఉపయోగపడే ఈ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి సేవ భావం కలవడం పాఠశాలకు మంచి పేరు తేవడమేనని తెలిపారు. ప్రతి విద్యార్థి ఇటువంటి సేవ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారి సేవలను కొనియాడారు. ఎడిపై ప్రిన్సిపల్ దేవరాజులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ పరికరాలను సక్రమంగా వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని శాస్త్రవేత్తలు కావాలని విద్యార్థులను కోరారు. ప్రతి విద్యార్థి ఆటల పట్ల సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ప్రతి విషయాన్ని పరిశోధన చేసి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ప్రణీత్ ఫౌండేషన్ యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ప్రధానోపా ధ్యా యులు మురళి మాట్లాడుతూ.. పాఠశాలలో పేద విద్యార్థులకు మీరందిస్తున్న ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని, మా పాఠశాలలో ఇంటర్మీడియట్ కూడా ఉన్నందున పరీక్షల సమయంలో ప్రాక్టికల్స్ చేయడానికి ఎంతో దోహదపడతాయని, మీ మేలు ఎన్నటికీ మరువలేనిదని తెలిపారు. సమావేశ అనంతరము మెటీరియల్సు విద్యార్థులచే అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎడిపై పాఠశాల విద్యార్థులు, పాఠశాల సహా యకులు తేజవతి, వాసుకి, హిమబిందు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మాస్టర్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర- సత్యవేడు: కర్ణాటక రాష్ట్రం మైసూరు చాముండి విహార్ స్టేడియంలో జరిగిన జాతీయ కరాటే చాంపియన్షిప్ పోటీల్లో తిరుపతి జిల్లా సత్యవేడు మాస్టర్ స్కూల్ విద్యార్థులు ఇద్దరూ గోల్డ్ మెడల్ సాధించగా చెన్నై ఓజు కేఎస్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో మరో విద్యార్థి సిల్వర్,ఇంకొకరు బ్రాంచ్ మెడల్ సాధించారు.కరాటే కట్ట,కుముతే విభాగాల పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన వారిలో జిబి. లక్షిక, మహమ్మద్ ఆరిఫ్ బాబా ఉన్నట్టు స్థానిక కరాటే అకాడమీ మాస్టర్ భువనేశ్వర్ పేర్కొన్నారు.దీంతోపాటు సిల్వర్ మెడల్ దేశిక్ చరణ్ బ్రాంచ్ మెడల్ రోహన్ సాధించడం జరిగింది. చెన్నై ఓజు కేఎస్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో శ్రీలంక, మలేషియా,ఇండియ దేశాలకు చెందిన దాదాపు 1000 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గోల్డ్ మెడల్ అందుకున్న మాస్టర్ స్కూలు విద్యార్థులను సంబంధిత ఉపాధ్యాయుల బృందం శనివారం అభినం దించింది. గత ఐదేళ్లుగా సత్యవేడు కరాటే అకాడమీ మాస్టర్ భువనేశ్వర్ కరాటే వీరులకు శిక్షణ ఇవ్వడంతో జాతీయస్థాయిలో వారి సత్తాను చాటుకు న్నారు. ఈ క్రమంలోనే బుధవారం నాడు తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ సేఫ్ చైర్మన్ రవినాయుడు, డీసీస్ నాయుడు, డియస్ డిఒ శశిధర్, వెంకటేష్ తదితరులు గోల్డ్ మెడల్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ స్కూల్ ఉపాధ్యాయులు స్టాన్ లేసార్, అనిత, రోస్లిన్, భానుప్రియ, అమరావతి పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్యకు దూరం

విశాలాంధ్ర- గూడూరు : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేద ప్రజలు వైద్య విద్యకు దూరమవుతారని ఈ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం పునః పరిశీలన చేయాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాల గుర్రం బాబు కోరారు.గూడూరు పట్టణంలోని ప్రైవేటు హోటల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గుర్రం బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పి.పి.పి పద్ధతిలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తుందని దీనివల్ల పేదవారు డాక్టర్ విద్య చదవలేరని ఉన్నత వర్గాల వారు మాత్రమే డాక్టర్లు అవుతారని తెలిపారు అనేక ప్రాథమిక పాఠశాలను మూసి వేయడం వల్ల చిన్నతనంలోనే అనేకమంది విద్యకు దూరమవుతున్నారని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు విద్యా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో శ్రీనివాసులు ,భాస్కర్, ఫయాజ్, గౌస్ బాషా, ఇబ్రహీం, ఖలీల్, హరి గౌడ్, గీతా తదితరులు పాల్గొన్నారు .

హెల్త్ కేర్‌లో ప్రథమ స్థానం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: జిల్లాస్థాయి స్కిల్ కాంపిటీషన్ ప్రోగ్రాం లో హెల్త్ కేర్ స్కిల్ పోటీలలో విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రమణయ్య శనివారం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకి చెందిన ఒకేషనల్ ఎడ్యుకేషన్ చదువుతున్న విద్యార్థులు నవంబర్ 7 తేదీ సమగ్ర శిక్ష నిర్వహించిన జిల్లా స్థాయి స్కిల్ కాంపిటేషన్ ప్రోగ్రాం లో పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో జరిగినటువంటి పోటీలలో విద్యార్థులు మొదటి బహు మతి గెలుచుకున్నారు. వీరు భవిష్యత్తులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఒకేషనల్ టీచర్ చంద్రకళ ను విద్యార్థులును ఉపాధ్యా యులు అభినందించారు . అదేవిధంగా ఎలక్ట్రానిక్స్ మరియు ఐటి విభాగానికి సంబం ధించి జిల్లా స్థాయిలో పార్టిసిపేషన్ సర్టిఫికెట్ స్వీకరించడం జరిగింది.

ఉచిత రెటీనా వైద్య శిబిరం

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక తిలక్ రోడ్ లోని శ్రీ సాయి సుధా కంటి ఆసుపత్రిలో సుధారాణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉచిత రెటీనా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరం నందు సుమారు 50 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు ఇచ్చారు. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ మధుమేహం ఉన్న వారిలో డయాబెటిక్ రెటినోపతి అనే కంటి వ్యాధి వస్తుంది ఇలాంటప్పుడు రక్తంలో చెక్కర స్థాయిలు రెటీనాలోని రక్తనాళాలను దెబ్బతీస్తాయి. డయాబెటిక్ రెటీనోపతి యొక్క ప్రారంభ దశలో దృష్టి సాధారణంగా ప్రభావితం కాదు రెటీనో పతి అభివృద్ధి చెందుతున్నప్పుడు దృష్టి ప్రభావితం కావచ్చు పరిస్థితిని చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేస్తే పూర్తిగా దృష్టిని కోల్పోయే ప్రమాదం ఉంది. డయాబెటిస్ ఉన్నవారు ప్రతి 3 నెలలకు ఒకసారి తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నట్లయితే , మరియు మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుకున్నట్లయితే, స్మోకింగ్ ని ఆపడం లాంటివి చేయడం ద్వారా డయాబెటిక్ రెటీనోపతి బారిన పడకుండా , కంటి చూపు కోల్పోకుండా కాపాడుకోవచ్చని ఆమె తెలియజేశారు . ఈ వైద్య శిబిరంలో హాస్పటల్ సిబ్బంది , విశ్వనాథం, మహేష్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

కట్టను కుళ్ళబొడిచి నెరిపేశారు

మొక్కుబడిగా చెరువు కట్ట పనులు

- పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అదికారులు

- చిన్న పాటి వర్షంకే నెర్రెలు బారిన చెరువుకట్ట

విశాలాంధ్ర-బాలాయపల్లి : చెరువు కట్టల పటిష్టత, చెరువుల్లోకి వచ్చే వరవ కాలువల అభివృద్ధి కోసం ఎఫ్. డి.ఆర్ 2024 కింద విడుదల చేసిన నిదులు కాంట్రక్టర్లు, ఇరిగేషన్ శాఖ అదికారులు జేబులు నింపుకునేందుకు, అధికార పార్టీ నాయకులకు ఉపయోగపడుతుందని మండలంలోని మేల్చూరు గ్రామంలోని ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే మేల్చూరు కు రెండు చెరువులు, ఆయా చెరువులకు వచ్చే వరవ కాలువల అభివృద్ధి కోసం చాపగుంట చావిటిగుంట చెరువుకు రూ 20.50 లక్షలు, చిన్నచెరువుకు రూ.4.95 లక్షలు, ట్యాంక్ బండ్ పనులకు 1.50 లక్షలు చొప్పున నిదులు మంజూరు చేసింది. ఈ నిదులతో ఆయా చెరువు కట్టలు పటిష్టంగా లేని చోట మట్టి తోలి పట్టిష్ట పరచడంతో పాటు చెరువులకు నీరు వచ్చే వరవ కాలువల్లో ఉన్న మొక్కలు తొలగించి, పూడిక తీసి కాలువలు అభివృద్ధి చేపట్టాల్సి ఉంది. అయితే మేల్చూరు గ్రామంలోని చాపగుంట చావిటిగుంట చెరువు కట్టను కుళ్ల బొడిచి నెరిపివేశారు. అంతే కాకుండా.. గత ఏడాది చెరువు కట్టకు గండి పడి న చోట కాంక్రీట్ వేసి కట్టను పటిష్ట పరచాల్సి ఉండగా ఇసుక తేలేలా నాసిరకంగా కాంక్రీట్ వేసి వదిలేశారని గ్రామంలో ని రైతులు వాపోతున్నారు. దీంతో ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికే చెరువు కట్ట నెర్రెలు బారిన పరిస్థితి నెలకొంది. దీంతో చెరువు లో వర్షం నీరు చేరితే మరల గండిపడే పరిస్థితి నెలకొని ఉందని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని గ్రామంలో ఎవరైనా అడిగితే అదికారులే దగ్గరుండి పనులు చేయించారంటూ చెబుతుండడం విశేషం. చెరువు కట్టలను అభివృద్ధి చేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలనే ప్రభుత్వ లక్ష్యం అదికారులు, కాంట్రక్టర్ల చేతివాటంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందని గ్రామంలోని ప్రజలు వాపోతున్నారు

ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ దాస శ్రేష్ట కనకదాస జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలమ నేరు కురబ సంఘ నాయకుల ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా కనకదాస చిత్ర పటానికి పూజలు చేసి పుష్పాంజలి ఘటిం చారు. కనక దాసు చూపించిన మంచి మార్గంలో అం దరూ నడిచి ఆయన ఆశ యా లకు అను గుణంగా పనిచేయాలని ఎమ్మె ల్యే పిలుపు నిచ్చారు. ప్రభుత్వం సైతం కనకదాసు జయంతిని అధికారికంగా ప్రకటించి ఎన్నో కార్యక్రమాలను నిర్వహి స్తోందని ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్ట ర్ సుబ్ర హ్మణ్యం గౌడు, కురబ సంఘ నాయకులు సోమశేఖర్‌గౌడ్, బత్తిగౌడు, నాగభూషణం, సుబ్బన్న,ఈశ్వర్ గౌడ్, శివ, విశ్వనాథ, చలపతి, లతో పాటు కూటమి నాయకులు ఆర్వి బాలాజీ, రామచంద్ర నాయుడు, బ్రహ్మయ్య, దిలీప్ కుమార్, విజయ్ తదితరులున్నారు

మందకృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసిన మండల నేతలు

విశాలాంధ్ర - రామకుప్పం : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ కు ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులతో సమీక్షా సమావేశాని విచ్చేసిన ఎంఆర్పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ను నియోజ కవర్గ ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ వెంకటేష్ మరియు ఎంఎస్పీ మైనారిటీ మండల అధ్యక్షుడు నాసిర్ భాషల ఆధ్వర్యంలో శని వారం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన పాశవిక దాడిని ఖండిస్తూ ఈ నెల 17 న ఛలో డిల్లీ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారని పేర్కొన్నారు కార్యక్రమంలో మండలం ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ పి మరియు నూతనంగా ఏర్పా టు చేసిన మైనార్టీ మండల కమిటీ నాయకులు భారీ సంఖ్యతో కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా ఇంచార్జ్ ధనరాజ్, కిషోర్ ప్రకాష్ పాపన్న, గోవిందప్ప, జయప్ప మరియు మైనారిటీ నాయకులు ఎలక్ట్రీషియన్ అలీ బై , మెకానిక్ రిజ్వాన్ బాషా, టైలర్ ఖాన్, మున్నీ, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో నందికొట్కూరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో శనివారం నందికొట్కూరు ఎమ్మె ల్యే గిత్త జయసూర్య కుటుంబ సమేతంగా పాలొ న్నారు. ఆలయ అధికారులు మొదట ఆయనకు స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనం తరం స్వామి అమ్మవార్లను ప్రత్యే కంగా దర్శించు కున్నారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి... స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

కలత్తూరు వరద గ్రామానికి చేయూత

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: కేవీబీపురం మండలం ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో పరిసర గ్రామాలైన కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలు నీటిమునిగాయి కలత్తూరు హరిజనవాడ గ్రామ ప్రజలకు తాడిపత్రి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చేతులు మీదుగా దుప్పట్లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ కెవిబిపురం మండలం కలత్తూరు గ్రామంలో చెరువు తెగిపోయి గ్రామం మొత్తం కూడా మునిగిపోయిన పరిస్థితి ముఖ్యంగా హరిజనవాడ కు చాలా తీవ్రమైనటువంటి నష్టం జరిగిందన్నారు. పశువులు కొట్టుకొని వెళ్లిపోయాయి, ఇళ్లల్లోకి నీళ్లు వెళ్లిపోవడం వల్ల ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు మొత్తం కూడా పనికిరాకుండా పోయాయని చెప్పారు. ట్రాక్టర్లు, స్కూటర్లు, విద్యుత్ స్తంభాలు,ఎద్దుల బండిలతో సహా నీటి ప్రవాహంలో కొట్టుకొని వెళ్ళిపోయాయన్నారు. ఈ సమయంలో అక్కడ ప్రజలకు కోసం దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరి శెట్టి సంతన్ కుమార్, నియోజవర్గం యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, డేవిడ్, తేజు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్రంలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, నాణ్యమైన సెల్ ఫోన్లు అందించాలని ఫోరం ఫర్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మినీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సరస్వతి డిమాండ్ చేశారు. అందులో భాగంగా శనివారం పలమనేరు పట్టణంలో గల స్థానిక కార్యాలయం నందు చిలకమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి, రెడ్డమ్మ, భాగ్యమ్మ, నాగరత్న, మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలీచాలని జీతాలు అంగనవాడిలకు ఇస్తూ పని భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు గతంలో ఇచ్చిన సెల్ ఫోన్లు సక్రమంగా పనిచేయక మొరాయిస్తున్నాయని దానివలన అనుకున్న సమయాని రిపోర్టులు అందించలేకపోతున్నామని వాపోయారు. ఈ సెల్ఫోన్ల విషయం గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్న చీమకుట్టినంత చలనం లేకపోవడం బాధాకరమన్నారు. ఓ పక్క పని భారం మరోపక్క సెల్ ఫోన్లు మొరాయించడం మరోపక్క అధికారులు ఒత్తిడి వలన అనేకమంది అంగన్వాడి కార్యకర్తలు మానసిక శోభకు గురై అనారోగ్య పాలవుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల అప్పుడు అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని, కొత్త సెల్ ఫోన్లు అందించాలని, మెనూ ప్రకారం బడ్జెట్ కేటాయించాలని, వివిధ రకాల యాప్ ల భారం తగ్గించాలని, అధికారులు వేధింపులు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల, దేవి, రేణుక, గంగులమ్మ, వాణి, సరస్వతి, అనసూయ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీటి వృథాను అరికడుదాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నీటి వృథాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ముత్యాలమ్మ గుడివీధిలో ఉన్న ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ప్రీ - ప్రైమరీ విద్యార్థులకు రైనీ డే యాక్టివిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపునీటి ప్రాధాన్యత వివరించారు. నీటి వృథాను అరికట్టి పొదుపు చేసి భావితరాల కోసం సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రైనీడేకు సంబంధించిన చిత్రపటాలు, నమూనాలను చిన్నారులు ప్రదర్శించారు. పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రైన్ వాటర్ ప్రాంతంలో విద్యార్థులు రైన్ కోట్స్ ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ఘనంగా ఎస్సీవీ దిలీప్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు కుమారుడు ఎస్సీవీ దిలీప్ జన్మదిన వేడుకలు శనివారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సీవీ యూత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా ఎస్సీవీ స్వగృహంలో భారీ కేక్ కట్ చేశారు. ఎస్సీవీ దిలీప్ ను గజమాలతో సత్కరించారు. ముందుగా ఎస్సీవీ దిలీప్ ఆయన తల్లిదండ్రుల దగ్గర ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఎస్సీవీ అభిమానులు ఆయన చిత్రపటాన్ని అందజేశారు. జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆశీస్సులతో ఒక ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీవీ కిరణ్, సత్రవాడ ప్రవీణ్, భాస్కర్ నాయుడు, హరి నాయుడు, సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, అంజూరు సుధాకర్, నారాయణ యాదవ్, సుదర్శన్ నాయుడు, అంజూరు రఘురాం, మద్దినేని మురళి నాయుడు, ఢిల్లీ ప్రతాప్, వినయ్, రాజానాయుడు, మధు నాయుడు, చందు, కయ్యూరి శివ, పసల సురేష్,ఎస్సీవీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాయలచెరువు బాధితులకు ఎస్సీవీ పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేవీబీపురం మండలంలో రాయల చెరువు బాధితులను శనివారం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు పరామర్శించారు. ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు కృషి చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. రాయలచెరువుకు గండి పడటంతో పాతపాళెం, కళత్తూరు ఎస్సీ కాలనీ పాత పాళెం అరుంధతీవాడలో ఉన్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అయ్యారని... పశువులు, గొర్రెలు, గేదెలు మేకలు మూగజీవాలు కోల్పోయారన్నారు. పంట కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీబీపురం మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు జయరామిరెడ్డి, సుదర్శన్ నాయుడు, రమేష్, సురేష్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, అంజూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులకు నిరాశ

- అర్జీలు స్వీకరించని ఉప ముఖ్యమంత్రి
- నిరాశతో వెనుదిరిగిన అర్జీదారులు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శనివారం తిరుపతి పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేశారు. ఆయనను కలిసి తమ సమస్యలు వివరించాలన్న ఆశతో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అర్జీలతో పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, రైతులు, నిరుద్యోగులు అర్జీలు అందజేయాలని మధ్యాహ్నం నుంచే సాయంత్రం వరకు ఎదురుచూసారు. అయితే ఉప ముఖ్యమంత్రి అర్జీలు స్వీకరించకపోవడంతో అర్జీదారులలో తీవ్ర నిరాశ నెలకొంది. తిమ్మినాయుడుపాలెం గ్రామస్తులు తమ గ్రామ స్మశాన వాటిక సమస్యను చెప్పేందుకు ప్లకార్డులు పట్టుకుని కలెక్టరేట్ గేటు వద్ద వేచి చూశారు.అలాగే అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తరపున అర్జీలతో వచ్చిన అంగన్వాడి సిబ్బంది, సమ్మె సమయంలో జీతాలు విడుదల చేయాలని, సర్వీసును బట్టి వేతనాలు నిర్ణయించాలని వినతి పత్రాలతో ఎదురుచూశారు. దివ్యాంగుల పథకాల వెరిఫికేషన్ శాతం పెంచాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ఇళ్లు, స్థలాలు ఇవ్వాలని వారు అర్జీలతో ఎదురుచూశారు. ఇలా దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్పొరేటర్లు, రైతులు, మహిళలు అనేకమంది అర్జీదారులు కూడా వారు సమస్యలు వినిపించే అవకాశం దక్కకపోవడంతో నిరాశ వ్యక్తం చేశారు. చివరికి అర్జీలు సమర్పించలేక నిరాశతో అర్జీదారులు వెనుదిరిగారు.

యువ క్రికెటర్‌కు అభినందనలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని కన్నా క్రికెట్ అకాడమీకి చెందిన యువ క్రికెటర్ రోహిత్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ - 19 క్రికెట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని ఊరందూరులోని ఆయన స్వగృహంలో రోహిత్, క్రికెట్ అకాడమీనిర్వాహకులు కన్నా మర్యాద పూర్వకంగా కలిశారు. రోహిత్‌ను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి భారత జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. పీఈటీలు కిషోర్, హుము, వినోద్ మార్గదర్శకత్వం కీలకం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో రోహిత్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న పులి వర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం ఐతేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మకు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు విన్నపం మేరకు ఆమె ఆ ఆలయ దశమ వార్షికోత్సవ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. పులివర్తి సుధా రెడ్డికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముత్యాలమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ఆలయంలో జరిగే ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆమె ఆలయ అర్చకులు అందించిన అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో నిర్వహించిన కుంభాభిషేకం, హోమం పూజలో పాల్గొన్న అనంతరం ముత్యాలమ్మ అమ్మవారిని సుధా రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులను, గ్రామస్తులను ఆప్యాయంగా పేరుపేరునా ఆమె పలకరించారు. పులివర్తి సుధా రెడ్డికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలలో పూతలపట్టు హై స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-పూతలపట్టు: చిత్తూరు విజయం కళాశాలలో శనివారం నిర్వహించిన క్విజ్ పోటీలలో పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ శనివారం చిత్తూరులోని విజయం కళాశాల నందు నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. డ్రాయింగ్, జనరల్ నాలెడ్జ్, పెయింటింగ్, పోస్టర్ మేకింగ్, పోటీలు నిర్వహించారు. ఇందులో పూతలపట్టుకు హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న పూతలపట్టు కు చెందిన ఆనగల్లు శశిధర్, వజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గిరివర్ధన్, రంగంపేట కొత్తూరుకు చెందిన ప్రణీత్, పాల్గొన్నారు. వారికి విజయం కళాశాల తరపున సర్టిఫికెట్లు అందించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణం లోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల రెండోవ శనివారం క్రమం తప్పకుండా ప్రతి రెండోవ శనివారం సాయిరాం చారి టీస్ వృద్ధాశ్రమం నందు శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి పీఠం గాలిపాలెం, మెడనూరు సురేష్ రెడ్డి, ఆయన సతీమణి శాంతి సహాయ సహకారాలతో మంచి రుచికరమైన భోజనం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ క్రమం తప్పకుండా ప్రతి నెల రెండవ శనివారం వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని మన ప్రగతి కుటుంబ సభ్యులు మరియు దాతల సహకారంతో ఆశ్రమాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్న నెరవేరుస్తామని సురేష్ రెడ్డి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహన్‌రావు, రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్, వాచ్ షాపు రాము, పిల్లిలా శ్రీనివాసులు, గోల్డ్ మల్లికార్జున, డిష్ నాగరాజు, శ్యామ్,తూపిలి యశ్వంత్,కుమార్ నాయుడు, కృష్ణారెడ్డి నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక స్వామి సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

విశాలాంధ్ర-పూతలపట్టు: వినాయక స్వామివారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ కుమార్, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధీర్ కుమార్, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జోషి, వీరు వేరువేరుగా కుటుంబ సభ్యుల తో స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని ఆలయ ఏఈఓ రవీంద్రబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

చేతి వృత్తులపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులకు చేతివృత్తులపై అవగాహన కల్పించారు. చిన్నారులు డాక్టర్, యాక్టర్, ఇంజనీర్, రైతు, సైనికుడు, పోలీసు వంటి వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుబ్బరామి రెడ్డి మాట్లాడుతూ మన సమాజంలో ఎన్ని రకాల వృత్తులు ఉన్నాయో వాటి గురించి విద్యార్థులకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో తమకు నచ్చిన రంగంలో రాణిస్తారని తెఇపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-పూతలపట్టు: పుల్లూరు పంచాయతీ, మట్టపల్లి, దళితవాడ గ్రామంలో నివాసం ఉంటున్న కేశవులు ఇంటిలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు మొత్తం కాలిపోవడంతో ఇంటిలో ఉన్న వస్తువులు మొత్తం కాలి బూడిద అయిపోయి ఆర్థికంగా చాలా నష్టం జరిగినది. రెక్కాడితే గానీ డొక్కాడని పేదరిక పరిస్థితి కావడంతో బాధిత కుటుంబం కన్నీటి పర్యంతం అవుతున్నారు. వీరిని సంబంధిత అధికారులు ప్రభుత్వం వెంటనే ఆయను ఆదుకోవాలని కోరుతున్నారు. వీరిని పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు, డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావు, చిత్తూరు జిల్లా కలెక్టర్,,ఐరాల మండల ఎమ్మార్వో తదితరులు వెంటనే స్పందించి ఇల్లు కూలిపోయిన కేశవులను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

పెండింగ్ జీతాలు అందజేయాలి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు సిహెచ్‌లో పనిచేస్తున్న కార్మికుల జనరల్ బాడీ సమావేశం అంకమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర పాల్గొని మాట్లాడుతూ సిహెచ్ లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని సౌకర్యం కల్పించాలని సంవత్సరంలో రెండు జతల యూనిఫాంలో గ్లౌజులు శానిటేషన్ పరికరాలు నాణ్యమైనవి అందించాలని కోరారు. నెంబర్ 138 ప్రకారం 18600 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మికులకు ఉద్యోగ భద్రత నివాళులు సానిటేషన్ కార్మికుల చేత చాకిరి చేపిస్తున్నారని తెలిపారు. ఇస్తున్నారా కోరం జీతం కూడా సక్రమ ఇవ్వడం లేదని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పుత్తూరు మండల కార్యదర్శి పుత్తూరు మండల కార్యదర్శి సిద్ధం చెట్టి చంద్రబాబు ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు ఈ మహేష్ వర్కర్స్ అంకమ్మ, పద్మ, శీను, ఉమా, సుజాత, శివమ్మ, పాత్రాజు తదితరులు పాల్గొన్నారు

మాజీ సర్పంచ్ మురళీని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గంగవరం: గంగవరం మండల మాజీ సర్పంచ్ యల్లంపల్లి మురళిని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పరామర్శించారు. మురళి తల్లి తిప్పక్క శనివారం ఆకస్మిక మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానిక మండల టిడిపి నేతలు కలిసి ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మురళి కుటుంబీకులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ రహీం, నాయకులు భాస్కర్ రెడ్డి, గిరిధర్ గోపాల్, బాలాజీ,రవి, మంజునాథ్, మురళీ తదితరులున్నారు.

డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన డిఎఫ్ఓ, డిఎస్పి

విశాలాంధ్ర-పలమనేరు: రూరల్ మండలంలో నవంబర్ 9న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగాలో పలమనేరు సమీపంలోని ముసలి మడుగును సందర్శించి ఏనుగుల శిక్షణ శిబిరాన్ని, గజారమంను ప్రారంభించడంతో పాటు సోలార్ హాంగింగ్ ఫెన్స్ ఏర్పాటుకు శంఖు స్థాపన చేస్తారన్నారని డిఎఫ్ఓ సుబ్బరాజు తెలిపారు. ఆ శనివారం పలమనేరు డిఎస్పి డేగల ప్రభాకర్ తో కలిసి ముసలమడుగు లోని కుంకి ఏనుగుల శిబిరాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతం అటవీ ప్రాంతం మరియు ఇతరుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించబ డినదని, టపాకాయలు కాల్చడం, పెద్ద ధ్వని చేయడం ద్వారా ఏనుగులు బెదిరిపోయి అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉందని, ప్రజలు సహకరించాలని కోరారు.

19న స్వర్ణముఖి నదీ హారతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యం లో ఈ నెల 19వ తేదీ స్వర్ణముఖి నదీ హారతులు ఇస్తున్నట్లు ఈవో బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అష్టోత్తర శత కలశాభిషేకం, బిల్వ నిమజ్జనం, స్వర్ణముఖి నది హారతులు జరగనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయలలో రాహుకేతు సర్పదోష నివారణ పూజలు మినహా మిగిలిన అన్ని ఆర్జిత సేవలు రద్దు చేస్తునట్లు తెలిపారు. భక్తులు ఇందుకు సహకరించాలన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామి వారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు రామకృష్ణ శర్మ, గజానన శర్మ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానం మొదటి వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామికి విశేష పూజలు జరిగాయి పలు రకాల పుష్పాలతో అలంకరించిన ట్రాక్టర్ పై అయ్యప్ప స్వామిని నిలిపి మంగళ వాయిద్యాలు అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తుల భజనలతో పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవం వైభవంగా సాగింది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కాణిపాకం దేవస్థానం ఆస్థాన మండపము నందు సంకటహర చతుర్థి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం, శ్రీ స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు శనివారం సంకటహర చతుర్థి సందర్భంగా వైభవంగా స్వామివారికి సంకటహర గణపతి వ్రతం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ పెంచల కిషోర్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, కోదండపాణి, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ప్రోత్సాహక నగదు

విశాలాంధ్ర-పుత్తూరు: జెడ్పీహెచ్ఎస్ అరణ్యం కండ్రిగ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని కె.వసు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్.కె. మణి విద్యార్థినికి రూ.8,000 నగదు బహుమతిని అందజేశారు. అలాగే, పాఠశాలలో గతంలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేసిన రాంబాబు వ్యక్తిగతంగా రూ.5,000 ఆర్థిక సహాయం చేశారు. మొత్తంగా రూ.13,000 నగదు బహుమతిని విద్యార్థినికి అందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థిని ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర స్థాయి పోటీలకు సన్నద్ధం చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ను పాఠశాల తరఫున అభినందించారు.

సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని అటవీశాఖ పరిధిలో శ్రీకాళహస్తి మండలంలోని సింహాచల కండ్రిగ తదితర ప్రాంతాల్లో ఉన్న పలుసమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను శనివారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామనిపవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పాశిం జస్వంత్ కు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-గూడూరు:

పాండిచ్చేరిలోని యూనివర్సిటీలో వైద్య విద్య అభ్యసిస్తున్న గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కుమారుడు జస్వంత్ కుమార్ గూడూరు ఖ్యాతిని ఇనుమడింప చేశారు. ఇక్కడ యూనివర్సిటీలో వైద్య విద్య అభ్యసిస్తున్న జస్వంత్ కుమార్ యూనివర్సిటీ టాపర్ గా నిలిచారు. దీంతో యూనివర్సిటీ టాపర్ కు అందించే గోల్డ్ మెడల్ ను ఆయన సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, ఎమ్మెల్యే సునీల్ కుమార్ అభిమానులు జస్వంత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

రొంపిచెర్ల టౌన్ వైఎస్సార్సీపి యూత్ ప్రెసిడెంట్ గా గురునాథ్

విశాలాంధ్ర-రొంపిచెర్ల:

రొంపిచర్ల టౌన్ వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ గా గురునాథ్ ను నియ మిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా గురునాథ్ మాట్లాడుతూ వైఎస్ ఆర్సిపి కి విధేయతగా తన వంతు కృషి చేస్తానని రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి గెలుపు నకు కష్టపడతానని ఆయన అన్నారు. నన్ను నమ్మి నాకు ఈ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు కపిలేశ్వరాలయంలో లక్షబిల్వార్చన

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 9వ తేదీన ఆదివారం లక్ష బిల్వార్చన సేవ జరుగనుంది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహిస్తారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు లక్ష బిల్వార్చన సేవ జరుగనుంది. ఇందులో లక్ష బిల్వ పత్రాలతో స్వామివారిని అర్చిస్తారు. ఒక్కొక్కరు రూ.100/- టికెట్ కొనుగోలు చేసి లక్ష బిల్వార్చన సేవలో పాల్గొనవచ్చు. ఈ సందర్భంగా ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం ఉంటుంది. అదేవిధంగా సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీ చంద్రశేఖర స్వామివారి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఘనంగా ఊరేగించనున్నారు.

ఉచిత వేరు శెనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-పిచ్చాటూరు: శనివారం ఉదయం పిచ్చాటూరు మండలంలోని సిద్దిరాజు కండ్రిగ కు ఎమ్మెల్యే చేరుకొని రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే వేరు శెనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ నిపుణులు డాక్టర్ గంగాధరం, మాజీ సర్పంచ్ జ్యోతి రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో అద్భుత దృశ్యం

విధి నిర్వహణలో ఒకే వేదికపై తండ్రి, కొడుకులు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: విధి నిర్వహణలో భాగంగా ఒకే వేదికపై తండ్రి, కొడుకులు కలుసుకున్నారు. తిరుపతిలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు అటవీ శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జి.ఆర్. మధుసూదన్ తన విధుల్లో భాగంగా పాల్గొన్నారు. అదే కార్యక్రమంలో ఆయన తండ్రి జి. రామచంద్ర, తిరుపతి అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ కూడా పాల్గొన్నారు. విధి నిర్వహణ పరంగా ఒకే వేదికపై తండ్రి-కొడుకులు కలిసి పనిచేయడం అందరికీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాలనాపరమైన ప్రభుత్వ సేవా బాధ్యతల్లో తండ్రి-కొడుకులు కర్తవ్యనిష్ఠతో వ్యవహరించడం ప్రభుత్వ యంత్రాంగంలో ఆదర్శంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం అభినందించారు.

బాలికల సైనిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-తిరుపతి: కర్ణాటకలోని కిట్టూర్ రాణి చెన్నమ్మ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ ఫర్ గర్ల్స్ లో ఆరో తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసిందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరమునకు జాతీయ స్థాయిలో 01 ఫిబ్రవరి 2026 న ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తారు, ఈ పరీక్షకు 2014 జూన్ 1 నుంచి 2016 మే 31 మధ్య జన్మించిన విద్యార్థినులు అర్హులు అని తెలిపారు.ఈ ప్రవేశ పరీక్ష 300 మార్కులకు ఉంటుంది అని ఇందులో మేథమెటిక్స్,ఇంగ్లీష్ లాంగ్వేజ్ ప్రొఫిషియెన్సీ టెస్ట్,జనరల్ నాలెడ్జ్ మరియు మెంటల్ ఎబిలిటీ సబ్జెక్టులపై నుంచి ప్రశ్నలు ఇస్తారు. మరిన్ని వివరాలకు మరియు దరఖాస్తుల కొరకు తిరుపతి వరదరాజనగర్ లోని విశ్వం సైనిక్ పోటీ పరీక్షల సమాచార కేంద్రంను మరియు 86888 88802 / 93999 76999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

పేకాట స్థావరం పై దాడులు

విశాలాంధ్ర-పుంగనూరు: పేకాట స్థావరంపై దాడులు నిర్వహించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై హరి ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని చదల గ్రామ సమీపన పెద్దిరెడ్డి గారి రాజారెడ్డి పొలంలో చింత చెట్టు కింద పేకాటాడుతున్నారని సమాచారం రావడం జరిగిందన్నారు సమాచారం మేరకు నేను మా సిబ్బందితో కలిసి స్థావరంపై దాడులు నిర్వహించాము ఈ దాడులలో వెంకటరమణ పోస్ట్ మాన్ మౌలాలి నాగేశ్వర్ రెడ్డి విఆర్వో ముగ్గురును అదుపులోకి తీసుకోగా కొంతమంది పారిపోవడం జరిగింది వారి వద్ద నుండి 18 340 రూపాయలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

ప్రసన్న వెంకటరమణ స్వామివారి ఆలయంలో బాలాలయానికి అంకురార్పణ

విశాలాంధ్ర-తిరుపతి: చిత్తూరు జిల్లా పుంగనూరులోని శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామివారి ఆలయంలో శనివారం సాయంత్రం బాలాలయ సంప్రోక్షణకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా సాయంత్రం 5 గంటలకు ఆలయంలో ఏర్పాటు చేసిన యాగశాలలో పుణ్యాహవచనం, రుత్విక్‌వరణం, వాస్తు పూజ, శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. కాగా, నవంబరు 9న ఉదయం 8 గంటలకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, శాంతి హోమం, వాస్తు హోమం, కళాకర్షణలో భాగంగా గర్భాలయంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి మూలమూర్తి శక్తిని కుంభంలోకి ఆవాహన చేసి యాగశాలలో ప్రతిష్టించి ఆరాధనలు చేట్టారు. సాయంత్రం 5 నుండి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నవంబరు 10వ తేదీన ఉదయం 7.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పూర్ణాహుతి, బాలాలయ సంప్రోక్షణ ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. టీటీడీ ఆగమ సలహాదారులు వి.శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ నాగేంద్ర, టెంపుల్ ఇన్స్పెక్టర్ లు భాను, రాహుల్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులతో ఉంటూ జనసేన పార్టీ తరఫున అందరికీ ఎటువంటి సమస్య వచ్చినా ముందడుగు వేసి వాళ్లకి సమస్యని తన సమస్యగా నిలబడి సహాయం చేస్తూ ముందుకు వెళ్తున్న తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకుడుగా జర్నలిస్ట్ అందరికీ ఒక అండగా నిలుస్తున్న మన తపసి మురళి రెడ్డికి రాజకీయ నాయకులు అభిమానులు స్థానికులు అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు తెలుపారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఎన్నో విజయాలు సాధించాలని కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నారు. ప్రజాసేవలో ఆదర్శంగా నిలుస్తున్న మానవతా నాయకుడు మురళి రెడ్డి అని కొనియాడారు. తపసి మురళి రెడ్డి ప్రజలతో మమేకమై, ఎప్పుడు ఎవరికైనా సమస్య వచ్చినా నా ప్రజల సమస్య నా సమస్య అనే ధ్యేయంతో ముందుకు సాగే నాయకుడిగా ప్రసిద్ధి పొందారు. ఆయన ఎటువంటి వర్గపరమైనా, రాజకీయ పరమైనా తేడాలు చూడకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సహాయం చేయడం ఆయన వ్యక్తిత్వంలో భాగమైపోయింది. జనసేన పార్టీ తరఫున చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలతో భాగస్వామి అవుతూ, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి, పేద ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో తపసి మురళి రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన వేస్తున్న అడుగులు ప్రజలసేవకై అంకితమై, ఇలాంటి శిఖరాలు మరి ఎన్నో చేరుకోవాలి అని విశ్వసిస్తున్నాము. మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకుడిగా కూడా ఆయన జర్నలిస్టు సమాజానికి అండగా నిలుస్తూ, వార్తా విలేకరుల సమస్యలను

పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. నిజమైన జర్నలిజం విలువలను కాపాడటంలో ఆయన చూపుతున్న నిబద్ధతకు విశ్వాస పాత్ర పోషిస్తున్నాడు.ఈ కార్యక్రమానికి హాజరై తపసి మురళి రెడ్డికి జన్మదిన శుభకాంక్షలు తెలియజేసిన ఎంఎల్ఏ పులివర్తి నాని, తమిళనాడు హై కోర్టు న్యాయమూర్తి ప్రేమ్ కుమార్, సత్యరాజ్ బి.ఎస్.పి పార్టీ యూత్ ప్రెసిడెంట్ తిరువల్లూరు తమిళనాడు, కలవకుంట రమేష్, జే మధుసూదన్, కోంక పరదేశీ, కాణిపాకం హేమకుమార్, కె.నాగరాజు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, ముడిపల్లి సురేష్ రెడ్డి, గోపి రాయల్, శంకర్, మీడియా మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయం

ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

విశాలాంధ్ర - తిరుపతి: ఓలూరు రాయలచెరువుకు గండి పడడం కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలోని కెవిబి పురం మండలం, పాతపాలెం వద్ద వున్న ఓలూరు రాయల చెరుపుకు గండి పడడంతో కెవిబిపురం 33/11కెవి సబ్ స్టేషన్ నీట మునిగిందని, తద్వారా కలత్తూరు, ఎస్ఎల్ పురం, పిసికె పురం, రంగయ్య గుంట, రాజులకండ్రిగ, కొటాల మిట్ట తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వరద కారణంగా 223 విద్యుత్ స్తంభాలు, 78 ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతినడంతో 2,093 (గృహ, వ్యవసాయ, తాగునీటి సరఫరా) సర్వీసులకు సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో వరద ప్రభావం తగ్గిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను చేపట్టామని తెలిపారు. శుక్రవారం రాత్రి సమయానికి 89 విద్యుత్ స్తంభాలు, 78 ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతు పనులను పూర్తి చేయడం ద్వారా 1,353 సర్వీసులకు సరఫరాను పునరుద్ధరించామని, మిగిలిన సర్వీసులకు శనివారం సరఫరా పునరుద్ధరణ పనులను పూర్తి చేశామని వివరించారు. సరఫరాను పునరుద్ధరించేందుకు గత మూడు రోజులుగా నిర్విరామంగా కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయవచ్చని, అదేవిధంగా వాట్సప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

మామండూరు అటవీ ప్రాంతమును సందర్శించిన పవన్ కళ్యాణ్

మంగళంలోని ఎర్రచందనం గోడౌన్ లను పరిశీలించారు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా మా మండూరు అటవీ ప్రాంతాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్,ఎస్పి సుబ్బరాయుడు తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందర్శించి మొక్కలునాటారు. ఆయన ఫారెస్ట్ ను సందర్శిస్తూ ప్రకృతిని ఆస్వాదిస్తూ పారే సెలయేరు మధ్య ఎంతో ఆనందంగా గడపారు. అనంతరం మంగళంలోని అటవీ శాఖకు చెందిన ఎర్రచందనం గోడౌన్ ను పరిశీలించారు. 8 గోడౌన్లలో ఉన్న ఎర్రచందనం వివరాలను అడిగి తెలుసుకు న్నారు.ప్రతిగోడౌన్‌యొక్కరికార్డులనుపరిశీలించారు. ప్రతి ఎర్రచందనం దుంగకి బార్ కోడింగ్‌ఏర్పాటుచేయాలనిసూచించారు.ఈకార్యక్రమంలోఅధికారులుపాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా భక్త కనకదాస జయంతి

- పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు భక్త కనకదాస 538వ జయంతి ఉత్సవాలు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై, భక్త కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్త కనకదాస కవి, గాయకుడు, రచయిత, తత్వవేత్త, సామాజిక సంస్కర్తగా పలు రూపాల్లో సమాజానికి సేవలందించారు. ఆయన ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ యస్. వెంకటేశ్వర్ ఆదేశాలతో, బీసీ సంక్షేమ అధికారి యం. భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రెడ్డెప్ప, రామచంద్రయ్య, వెంకటప్ప, గుండ్లూరు శ్రీనివాసులు, రఘురామ్, సహాయ బీసీ సంక్షేమ అధికారిణి డి.జ్యోత్స్న, వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా వివిధ శాఖల అధికారులు, కురుబ సామాజిక వర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేయాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర –చిత్తూరు : సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేయాలని, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్‌చేశారు. శనివారం చిత్తూరులోని అంబేద్కర్ భవనం నందు జరిగిన చిత్తూరు ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ నేతల సమీక్ష సమావేశం లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ న్యాయ మూర్తి గవాయి పై జరిగిన దాడి అనగారికం అన్నారు ఆయన దళితుడు కాబట్టే దాడి చేసిన వ్యక్తి పై ఇప్పటి వరకు కేసు నమోదునమోదు చేయలేదన్నారు. కేసు నమోదు చేయకపోవడంపై వ్యవస్తలు పూర్తిగా విఫలమైందన్నారు.. ఈ విష యంపై యం ఆర్ పిఎఫ్ తీవ్ర స్థాయిలో ఖండి స్తుందన్నారు ..న్యాయం చేయా లని కోరుతూ ఈ నెల 17వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో దళితులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - తడ : తడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం లో జరిగిన కబడ్డీ పోటీలలో ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తడ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు హరిత పేర్కొన్నారు. నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం లో అండర్ 17 విభాగం లో జరిగిన కబడ్డీ పోటీలలో సీ హెచ్ రుక్ మస్తాన్, వీ శివనేష్ అనే ఇద్దరు బాలురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని,అండర్ 14 విభాగం లో వీ గోకుల్ ఎంపిక అయ్యారని ,వీరు తదుపరి రాష్ట్ర స్థాయి లో జరిగే పోటీలలో పాల్గొన నున్నారని ,తడ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

తిరుమలలో నేడు కార్తీక వన భోజనం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : కార్తీక వన భోజన కార్యక్రమం నేడు తిరుమలలోని గోగర్భం సమీపంలో గల పార్వేటమండపంలో జరుగనుంది. పవిత్రమైన కార్తీకమాసంలో వనభోజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది .ఇందులో భాగంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు చిన్న గజవాహనంపై, ఉభయనాంచారులు పల్లకిపై ఆలయంనుంచి బయలుదేరి ఊరేగింపుగా పార్వేటమండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 నుండి 12 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిసారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అటు పిమ్మట మధ్యాహ్నం 1 నుండి 2 గంటల నడుమ కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ ఉత్సవం కారణంగా శ్రీవారి అలయంలో నిర్వహించు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొంటారు.

రైతులు అధికారులకు సహకరించాలి

- వార్తకు స్పందన

- యూరియా కష్టాలువ్యవసాయ శాఖ అధికారి షణ్ముగం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : యూరియా కోసం తప్పని తిప్పలు మండలంలోని రైతు సేవ కేంద్రాలలో యూరియా కొరత విశాలాంధ్ర లో వార్తా కథను శనివారం వెలువడింది దీనిపై మండల వ్యవసాయ శాఖ అధికారులు శనివారం స్పందిస్తూ మండలంలోని వ్యవసాయ రైతులు అధికారులకి సహకరించే విధంగా నడుచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి షణ్ముగం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతు సేవ కేంద్రాలలో ఎరువులు అందుకుంటున్న రైతులు అందరూ కూడా రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న సూచనల మేరకు దిగు స్థాయి అధికారులు ప్రజలకు అన్ని విధాల రైతులకు అందిస్తున్నామన్నారు. కొంతమంది తప్పుడు సంకేతాలు ఇవ్వడంతో ప్రజల్లోకి అధికారులు పైన దుష్ ప్రచారం జరుగు తుందని వెల్లడించారు.రైతులు అధికారులకు సహకరించాలి అధికారులు సూచించిన పద్ధతులను అనుసరించడం, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం అందించడం, పంట నమోదు వంటి పనులను పూర్తి చేయడం వంటివి చేయాలి. పంటల వివరాలు, ప్రభుత్వం నిబంధనల మేరకు రైతుకు ఒక ఎకరాకు మూడు బస్తాల యూరియా అందిస్తుందన్నారు. ఎరువుల మండలానికి తీసుకురావడానికి అధికారులు నానా ఇబ్బందులు ఎదుర్కొని రైతుల శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు పనిచేస్తు న్నామన్నారు. కార్డు పొందిన ప్రతి రైతుకు ఎరువులు అందిస్తామన్నారు. వ్యవసాయ విస్తరణ, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలు వ్యవసాయదారుడుకి అందించాలంటేరైతులు అధికారు లకు సహకరించాలి రైతుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ పథకాలు సక్రమంగా అమలు కావడానికి అధికా రులకు సహకరించాలన్నారు. అధికారులతో కలిసి పనిచేయడం రైతుల ప్రయోజనాలకు దోహదపడుతుందన్నారు. అధికారులు సూచనలను రైతులు కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.